# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 87
పేజీలు : 06 | వెల: రూ.5/-
శుక్రవారం
డిసెంబర్ 20, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



6లో..

## డోర్నకల్ అభివృద్ధికి సహకరించాలి

- సీఎంకు ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వినతి


6లో..

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అక్రమకేసులా!

- కక్షసాధింపులపై కాదు ప్రజాపాలనపై దృష్టి పెట్టండి
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


2లో..

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా ఇంచార్జి కలెక్టర్ సత్య శారద దేవి


6లో..

## కీర్తి, ప్రతిష్టలకు భంగం కలిగించొద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా


2లో..

## బీజేపీ ఆధ్వర్యంలో.. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



- ప్రాణాలు తీస్తున్నాయ్
- కొత్తగూడలో బైక్ పై వెళ్తున్న మహిళపై దాడి
- అక్కడికక్కడే గాలిలో కలిసిన ప్రాణాలు
- వాహనదారులపైనా దాడులు
- భయాందోళనలో ప్రజలు

# బాబోయ్.. కోతులు


వివరాలు2లో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోతుల బెడద రోజు రోజుకూ పెరుగుతోంది. పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ కాలనీలపై విరుచుకుపడుతున్నాయి. ఇంటిలోని తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళ్లడంతోపాటు పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. గుంపులుగా తిరుగుతూ జనంపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. గ్రామాల్లో కిరాణ సామాన్లు ఉప్పు, పప్పు కొనుక్కోవడానికి వెళ్లాలన్నా భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా వేరుశనగ, పెసలు, కందులు, మొక్కజొన్న, జొన్న, బొబ్బర్లు, కూరగాయల తోటలను కోతులు ధ్వంసం చేయడంతో ఆ పంటలు జోలికే రైతులు వెళ్లడంలేదు. గుంపులు గుంపులుగా ప్రధాన రహదారులపైకి చేరి వాహనదారులను హడలెత్తిస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం సమీపంలోని గాదె వాగు అటవీ ప్రాంతంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం బైక్ పై వెళ్తున్న మహిళపై కోతులు దాడిచేయడంతో ఆమె ప్రాణాలు అక్కడికక్కడే గాలిలో కలిసిపోయాయి. కోతులు ప్రాణాలు తీస్తున్నా వాటిని నియంత్రించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై జనం మండిపడుతున్నారు. ఇప్పటికైనా కోతుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే మరిన్ని ప్రాణాలు పోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

–వరంగల్ వాయిస్, మహబూబాబాద్

# బాబోయ్.. కోతులు



- ప్రాణాలు తీస్తున్నాయ్
- కొత్తగూడలో బైక్ పై వెళ్తున్న మహిళపై దాడి
- గాలిలో కలిసిన ప్రాణాలు
- వాహనదారులపైనా దాడులు
- భయాందోళనలో ప్రజలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఒకప్పుడు అడవులకే పరిమితమైన కోతులు నేడు పూర్తిగా జనావాల్లోకి వచ్చి చేరాయి. అడవుల్లో దొరికే అలములు, కాయలు, పండ్లు తిని బతికేవి. కాని రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాతో అడవుల విస్తీర్ణం తగ్గిపోతోంది. 1950లో తెలంగాణలో అడవుల విస్తీర్ణం 40 శాతినికి పైగా ఉంటే ఇప్పుడది 20 శాతినికి పడిపోయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 300పైగా ఉన్న గుట్టలు గ్రానైట్ క్వారీల దెబ్బకు కనుమరుగయ్యాయి. మనుషులు తమ అవసరాలకోసం పెద్ద పెద్ద వృక్షాలను నరుకుతూ, గుట్టలను తవ్వుతూ పోవడంతో కోతుల సహజ ఆవాసాలు దెబ్బతిన్నాయి. దీంతో తిండికోసం మెల్లమెల్లగా ఊళ్లలోకి రావడం మొదలైంది.

**ఆగమాగం..**

గ్రామాలు, పట్టణాల్లో కోతులు సృష్టిస్తున్న హంగామా అంతా ఇంతా కాదు. ఏ మాత్రం ఏమర పాటుగా వ్యవహరించినా తలుపులు తీసుకొని ఇండ్లలోకి చొరబడుతున్నాయి. తినుబండారాలు, అన్నం గిన్నెలు, సంచులు.. ఇలా ఏది దొరికితే దానిని ఎత్తుకెళ్తున్నాయి. వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. ఉతికి ఆరేసిన దుస్తులను చించేస్తున్నాయి. ఇళ్లలోకి చేరి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమేందుకు ప్రయత్నించిన వారిపై తిరగబడి దాడులకు దిగుతున్నాయి. మిద్దెల మీద గుంపులు గుంపులుగా చేరి వచ్చి పోయే వారిపై దాడులు చేస్తున్నాయి. కోతుల నుంచి రక్షణ పొందేందుకు కొంతమంది టపాసులు పేల్చుతూ, పెద్ద పెద్ద శబ్ధాలు చేసి వాటిని తరిమేస్తున్నారు. కోతులతో కిరాణ షాపులు, పండల్ దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని వస్తువులకు రక్షణగా ఇనుప జాతీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతులతో పెంకుటిళ్లు ధ్వంసం అవుతున్నాయి. ఆరుబయట ఎండబెట్టిన పప్పులు, ఇతర ఆహార పదార్థాలనూ వదలటంలేదు. ఇంటి ఆవరణలో ఉన్న జామ, మామిడి, బొప్పాయి, ఇతర పండ్ల చెట్లు, కూరగాయల చెట్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి.

**ప్రాణాలు పోతున్నాయ్..**

కోతుల దాడులతో గాయాలపాలవుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. అదే విధంగా మృత్యువాత పడుతున్న వారు కూడా ఎక్కువగానే ఉన్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏటా కోతుల దాడుల్లో గాయపడుతున్న వారి సంఖ్య పది వేలు దాటుతున్నట్లు అంచనా వేస్తున్నారు. అదే విధంగా మృతి చెందుతున్న వారి సంఖ్య కూడా రెండు అంకెలకు చేరుతున్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కోతులు దాడి చేసిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. మొదట్లో కోతుల బారి నుంచి రక్షణకోసం కొండెగలను తెప్పించి గ్రామంలో తిప్పేవారు. కొండెంగలను చూడగానే కోతులు పరార్ అయ్యేవి. కానీ ఇప్పుడు కొండెంగలకు కోతులు భయపడట్లేదు. ఇది వరకు పొలాలు, ఇండ్ల వద్ద పెద్దపులి బొమ్మలు పెడితే వాటిని చూసి కోతులు పారిపోయేవి. కాని ఇప్పుడు డోంట్ కేర్ అంటున్నాయి.

**మహిళ మృతి..**

కోతులు రోడ్డు మీద నడుస్తున్న వారినీ వదలట్లేదు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం నుంచి నర్సంపేటకు ద్విచక్ర వాహనం వస్తున్న దంపతులపై గాదెవాగు సమీపంలో కోతుల గుంపు ఒక్క సారిగా దాడి చేసింది. దీంతో భయాందోళనకు గురైన దంపతులు వాహనంపై అదుపుతప్పి కింద పడిపోయారు. దీంతో ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న నాగమణికి తీవ్ర గాయాలయ్యాయి. దీనిని గమనించిన బాటసారులు హుటాహుటిన నాగమణికి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అయితే ఆమె చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ సత్య శారద దేవి

**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని హనుమకొండ ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామాలలో సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాలను పొందుపరచు తీరును సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును సిబ్బందికి సూపించాలన్నారు. రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల నోడల్ అధికారులు రాజేందర్, జి.రామ్ రెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఆర్ఐ సునీల్, ఆర్ఓ శ్రీనివాస్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల నిర్వహణపై అవగాహన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల నిర్వాణ విధానంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని, విద్యార్థులు ఒక స్పష్టమైన విధానపరమైన నిర్ణయాలతో ముందుకు పోవుటకు కట్టుబడి ఉండాలని ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. శుక్రవారం కళాశాలలోని సామాజిక శాస్త్రాల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం పెద్ద ప్రజాస్వామిక దేశమని, గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థను కలిగి ఉన్న భారతదేశంలో గడిచిన 75 సంవత్సరాలుగా ఎన్నికల నిర్వహణలో అనేక సంస్కరణలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమానికి రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ సంజీవ్ అధ్యక్షత వహించగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ కర్ణాకర్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ శేషు, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చారి, డాక్టర్ ఆదిరెడ్డి, రాజ్యాంగానికి లోబడి ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో..

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు ప్రతాప్ చంద్ర సారంగి, ముఖేష్ రాజపుత్ లపై పార్లమెంటు ఆవరణలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బీజేవైఎం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం పోచం మైదాన్ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ దహనం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో దేవాలయం లాంటి పార్లమెంటు సాక్షిగా ఈ దాడి జరగడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాహుల్ గాంధీ బలవంతంగా తోయటంతోనే వారు గాయపడ్డారన్నారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేకనే ఇటువంటి దాడులకు పాల్పడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అధికారం లేక అసహనంతో ఉన్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తులు మీద దాడి చేయడమనేది కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యవాదులందరూ దీన్ని ఖండించాలన్నారు. రాహుల్ గాంధీతోపాటు ఈ ఘటనకు పాల్పడిన వారందరి మీద కేసు నమోదు చేసి, విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని గంటా రవికుమార్ డిమాండ్ చేశారు.

# సర్వే ల్యాండ్ రికార్డ్ కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు ప్రతి ఒక్కరు టీఎన్జీవోస్ ఇచ్చిన పిలుపులో భాగస్వాములు కావాలని, సంఘం బలోపేతానికి పాటు పడాలని టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ సూచించారు. తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ వరంగల్ జిల్లా కార్యవర్గ ఎన్నికలకు ముఖ్యఅతిథిగా రామ్ కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, ఎన్నికల అధికారి ఎర్ర ప్రగడ, గణేష్ రాజేశ్వరరావు, సందీప్ సదయ్య, రాజేశ్వర చారి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని పరిచయం చేశారు. తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా వి.సందీప్, కార్యదర్శిగా కె.వీరస్వామి, కోశాధికారిగా కుశాల్ కుమార్, ఉపాధ్యక్షులుగా జి.సదయ్య, జి.గీత, సహాయ కార్యదర్శులుగా ఎస్.రాజిరెడ్డి, ఈ.రజిత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.భాస్కర్, ప్రచార కార్యదర్శిగా ఆర్.సరస్వతి, కార్యవర్గ సభ్యులుగా జి.విద్య శ్రీ, శ్రీనివాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కగా నిర్వహించాలి

- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- కేసముద్రం మండలంలో పలు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంజిల్లాలో విస్తృతంగా పర్యటించిన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పాఠశాలలు, వసతి గృహాలు ప్రధమ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు శుక్రవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాఠశాలలు, వసతి గృహాలు, మోడల్ స్కూల్స్, కలవల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం, ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేసముద్రం మండలం, పెనుగొండ, బోడ మచ్చ తండలలో, లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పక్కగా నిర్వహించాలని అన్నారు, కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టిక మందుల స్టాక్ వివరాలు ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ప్రతి రోజు షెడ్యూలు ప్రకారము వైద్య పరీక్షలు,



శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని సూచించారు, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న కిచెన్ గదిని స్వయంగా సందర్శించారు, పిల్లలకు నాణ్యమైన రుచికర భోజనం అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించదని తెలిపారు, తరగతి గదులలో పిల్లలతో మాట్లాడుతూ చదువుపై ఆసక్తితో ఉండాలని కేవలం విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు, పాఠశాల ఆవరణంలోని పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని విద్యా, సానిటేషన్ వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు,ప్రత్యేక అధికారులు సైతం క్షేత్రస్థాయిలో వసతి గృహాలు తనిఖీ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు, ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి, సంబధిత శాఖల అధికారులు ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ

**వరంగల్ వాయిస్, తొర్రూరు:** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణ11వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కక్కెర్ల రాజశేఖర్ తండ్రి కక్కెర్ల సమ్మయ్య గురువారం రాత్రి మరణించాడు. కాగా అతడి మృతదేహానికి తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ గారు పూల మాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగడ్డ శ్రీనివాస్, జంజీరాల మనోహర్, అనుమాండ్ల ప్రవీణ్ రెడ్డి, నడిగడ్డ మధు, భూతం భరత్, తదితరులు పాల్గొన్నారు.



## స్కానింగ్ సెంటర్ల సీజ్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల నిర్వహకులు నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే సీజ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్ హెచ్చరించారు. వరంగల్ వాయిస్ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు. స్కానింగ్ సెంటర్ లను ప్రీ .కాన్సెప్షన్ మరియు ప్రీ. నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ నేషనల్ ఇన్స్పక్షన్ మానిటరింగ్ కమిటీ.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో కలసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నిబంధనలను పాటించని . స్కానింగ్ సెంటర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ. జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం , నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్న 2 స్కానింగ్ సెంటర్లను సీజ్ చేశామని తెలిపారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో ఆడపిల్లల నిష్పత్తి 1000 మంది బాలురకు 756 మంది బాలికలు మాత్రమే ఉన్నారని 75.6 శాతం ఆవేదన వ్యక్తం చేశారు. స్కానింగ్ కేంద్రాలకు వచ్చే గర్భిణి ల పేర్లు , చిరునామా తదితర వివరాలను స్కానింగ్ కేంద్రాల నిర్వహకులు వైద్య ఆరోగ్యశాఖ కు అందించాలని ఆదేశించారు.మురళీధర్.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.

# కేటీఆర్ పై అక్రమ కేసు బనాయిస్తున్నారు

- ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత చర్య
- మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి విమర్శ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ.కేటీఆర్ పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్షలో భాగమేనని.తప్పుడు కేసు నమోదు చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ రకమైన కాంగ్రెస్ పార్టీ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై కేటీఆర్ సాగిస్తున్న పోరాటాలకు భయ పడి కేసులతో వేధిస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని ఎండగట్టి ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో విచారణల పేరిట అక్రమ కేసులు పెడుతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రం కోసం రాష్ట్ర ఇమేజ్ పెంచడం కోసం కేటీఆర్ పనిచేస్తే .ఆయన మీడియా అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు అన్నారు. ఫార్ములా. ఈ కార్ రేసింగ్ పై అసెంబ్లీలో చర్చకు పెడితే సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నానని కేటీఆర్ స్పష్టం చేసినప్రభుత్వంపట్టించుకోకపోవడం సీఎం నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు ఆగడాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోరాడుతాయన్నారు. ఈ మీడియో సమావేశంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నేతలు రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్. పాల్గొన్నారు



## ఇంగ్లీష్ భాష పై పట్టు సాధించాలి

**వరంగల్,వాయిస్, డోర్నకల్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పై పట్టు సాదించటమే కాకుండ, నైపుణ్యత, కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించేందుకు ఇంగ్లీషు పరిక్షలు దోహదపడుతాయని ఎల్టా మండల కన్వీనర్ సోమనబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఎల్టా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ భాష పరిక్ష పోటీలు నిర్వహించారు. నేటి ఆధునిక సమాజంలో ప్రతి మనిషి ఇంగ్లీష్ భాష పై పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాంకేతిక యుగంలో ఆంగ్ల భాష వైటల్ రోల్ పోషిస్తుందన్నారు. విద్యార్దలు ఇంగ్లీష్ భాష తప్పక నేర్వాలని కోరారు. హెచ్యం బండి నరసింహా రావు,శేషు కుమారి,దమయంతి,అప్పిరెడ్డి,గ్రేసు,కృపాకాంత, సమిత,అనిత టీచర్లు పాల్గొన్నారు.

## సీసీఎల్ మంజూరు చేయాలి : టీపీటిఎఫ్

**వరంగల్ వాయిస్, తొర్రూరు:** సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ ఆరవ 6 నుండి20వ తేదీ వరకు ఎన్యుమరేటర్లు గా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విధులు నిర్వహించడం జరిగింది. సాధారణ సెలవు రోజులైనా నవంబర్ 9,10,15, నవంబర్ 17 మొత్తం నాలుగు రోజులు సర్వే విధులు నిర్వహించారు. ఈ రోజులకు కూడా సిసిఎల్ మంజూరు ఉత్తర్వులు విడుదల చేసేలా చొరవ తీసుకోవాలని దంతాలపల్లి ఎంపీడీవో యన్. వివేక్ రాంకు దంతాలపల్లి టిపిటి ఎఫ్ మండల శాఖ ప్రాతినిధ్యం చేసింది. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు తాలూరి రవీందర్, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, ఉపాధ్యాయులు పావని తదితరులు పాల్గొన్నారు.





## సిద్ధార్ధలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు...

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట్:** మండల కేంద్రంలోని సిద్ధార్ధ హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్ధ విద్యా సంస్థల చైర్మన్ కంది విజయ గోపాల్ రెడ్డి క్రైస్తవ ఉపాధ్యాయ బృందంతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరూ సత్ప్రవర్తనగా మార్చుకోవాలి అన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి. క్రైస్తవ ఉపాధ్యాయులు. బాలరాజు', మేకల విష్ణు, నవీన్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి..

- మంత్రివర్గం నుండి అమిత్ షాను భర్త రఫ్ చేయాలి..
- డీవైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పడమే కాకుండా, హోం మంత్రి పదవి నుంచి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డివైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్ లో డివైఎఫ్ఐ హన్మకొండ మండల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి స్వేచ్ఛ, మానవత్వం, సామాజిక న్యాయం, ఇలా అనేక రకాలైన ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని పదేపదే స్మరించడం ఏ నేరం కిందికి వస్తుందో అని అమిత్ షా దేశ ప్రజలకు తెలపాలన్నారు. అంబేద్కర్ గారి శాస్త్రీయమైన ఆలోచనలు అమలు చేయకుండా ఆశాస్త్రీయమైన మనువాద భావాజాలాన్ని పదేపదే పార్లమెంటులో ప్రస్తావించడం అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనమని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం గానే అమిత్ షా కూడా తమ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేపదే రాజ్యాంగం మీద, అంబేద్కర్ గారి మీద దేశవ్యాప్తంగా విషం చిమ్మే కార్యక్రమాలు చేస్తుందని, దీనిని ఉపసంహరించుకోకపోతే భారత దేశ ప్రజల నిరసనలు బిజెపి నాయకులు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రచపుడి యువన్, భాను, రాహుల్, అజాయ్, మహేశ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పలు సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే భారత ప్రజలకు క్షమాపణలు చెప్పాలని గ్రేటర్ వరంగల్ ఎస్సీ వర్గీకరణ వ్యతి రేక పోరాట సమితి కన్వీనర్ పనికెల శ్రీనివాస్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా పరిరక్షణ సమితి నాయకులు దండు మోహన్, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కేయూ ఇంచార్జి పండు డిమాండ్ చేశారు. భారత పార్లమెంట్ సాక్షిగా విశ్వ విజ్ఞాని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్ లో గ్రేటర్ వరంగల్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, డాక్టర్ .బీఆర్ అంబేద్కర్ విగ్రహా పరిరక్షణ సమితి, అల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వార చట్ట సభల్లోకి వచ్చిన అమిత్ షా బాధ్యతగల కేంద్ర హోంమంత్రిగా ఉండి మతోన్మాదిగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వెంటనే అమిత్ షాను పదవి నుంచి తొలగించి, ఆయనపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానుగంటి లక్ష్మీనారాయణ, సాదు కుమారస్వామి, సురాశి విక్రమ్, కాళేశ్వరపు రాము, కడారి కుమార్, గూడెపు ఐలయ్య, సంపతి రఘు, కునమళ్ల అనిత, దాసరి రాజేశ్వరి, ఆకుల సుగుణ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థికి ఆర్థిక సాయం

### వ్యాక్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ వన్నాల వెంకటరమణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తండ్రిని కోల్పోయిన పేద విద్యార్థి చదువునకు వ్యాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ వెల్లడించారు. వరంగల్ నగరానికి చెందిన మార్గం సత్యం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబం కేసముద్రంలోని మేనమామ ఇంటి వద్ద నివాసం ఉంటున్నారు. సత్యం కుమారుడు మార్గం చరణ్ పాఠశాల ఫీజు చెల్లించేందుకు వ్యాక్ ఫౌండేషన్ ను సంప్రదించారు. దీంతో స్పందించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ విద్యార్థి చదువు నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. వన్నాల వెంకటరమణ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 600 పై చిలుకు కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్, జిల్లా కార్యదర్శి గడల కుమార్, యువమోర్చా నాయకులు అపురూప సాయి, తిలక్, చిలువేరు లక్ష్మణ్, నాగవల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీగా స్టేషన్ ఘనపూర్

### కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని మునిసిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు మునిసిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సహకారంతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకువచ్చి రూపు రేఖలు మార్చేందుకు కృషి చేస్తానని కడియం శ్రీహరి ప్రకటించారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**వరంగల్ వాయిస్, జులైవాడ :** హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ, వరంగల్ ఆధ్వర్యంలో జూలైవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం రూ.20వేల విలువైన స్టడీ మెటీరియల్, ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు రెండు వందల ఎక్కాల పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రామకృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఉచిత టైలర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** మండల పరిధిలోని పెగడపల్లి గ్రామంలో ఉచిత టైలర్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం 02 డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ శిక్షణ సంస్థ సిరి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని శిక్షణకాలం మూడు నెలలు ఉంటుంది 30 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ మూడు నెలల పాటు ఉంటుందని సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ తెలిపారు. అనంతరం కార్పొరేటర్ రవి నాయక్ మాట్లాడుతూ మన గ్రామంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు తెలపారు. సైకాలజిస్ట్ రామోజీరావు మాట్లాడుతూ మహిళలు అందరూ చైతన్యవంతంగా ఉండి ఆర్థికంగా ఎదగాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్, గ్రామ పెద్దలు రవీందర్,టీచరు సునీత, రమ్య, రాజేశ్వరి, స్వాతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**వరంగల్ వాయిస్, కాశీ బుగ్గ :** ఏనుమముల ప్రాంతం మార్కెట్ వద్ద మాస్టర్ ప్లాన్ 2041 ప్రకారం 200 అడుగుల రహదారిని మళ్ళీ మార్పు చేయడానికి ఇచ్చిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వ్యతిరేకంగా నిరసన తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ దిడ్డికుమార్ స్వామి మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ బాబు 19వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి పవన్ సీనియర్ నాయకులు చిమ్మని శివ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## కొమురయ్యకు ఘన సన్మానం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ నగరంలోని ఉర్సు లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ సమావేశంలో ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు (సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్) ఈ కొమురయ్యను ఘనంగా సన్మానించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ పూసారం అధ్యక్షతన ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆకుతోట శ్రీనివాస్, కె. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సతీష్, పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్సు సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరైన వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు నూతనంగా కాంప్లెక్స్ సోషల్ ఫోరం కమిటీని అనుకున్నారు. కమిటీ అకాడమిక్ అడ్వైజర్ గా సీనియర్ ఉపాధ్యాయులైన ఆడేపు రవీందర్, గౌరవ అధ్యక్షులుగా ఎం. భూపాల్ రెడ్డి, అధ్యక్షులుగా పెరుమాండ్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎం బిక్షపతి, కోశాధికారిగా రంగాచారి, ఆర్గనైజర్ గా సిహెచ్. సంపత్, ఉపాధ్యక్షులుగా చంద్రకళ, సెక్రటరీగా కె.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులుగా హేమంత్, రాజమౌళి, ప్రగతి కుమార్, కళావతి, వెంకట్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.





# పావని కరణంకు ట్రోలింగ్ సెగ

పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ పాత్ర స్వభావాన్ని మార్చి సినిమాలో బిగ్ ట్విస్ట్ తెప్పించిన నటి పావని కరణం. అజయ్ కూతురిగా పుష్పరాజ్ ని చిన్నాయన అంటూ పిలుస్తూ కావేరి పాత్రలో అలరించిన ఆమెకు ప్రస్తుతం ట్రోలింగ్ సెగ తగులుతుంది. సినిమాలో ఆమెపై చేయేస్తేనే ప్రాణాలు తీసిన పుష్పరాజ్ రియల్ లైఫ్‌లో అయితే రాలేదు కదా! ఇంతకీ ఏం జరిగిందంటే.. మంచి థియేటర్ యాక్టింగ్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న పావనిని చూసి సుక్కు ఇంప్రెస్స్ అయ్యి ఆమెకు పుష్ప ఫ్రాంచైజీ లో చోటు కల్పించాడు. అంతకు ముందు ఆమె తిరువీర్ 'పరేషాన్' మూవీలో ఫిమేల్ లీడ్‌గా కనిపిచింది. ప్రస్తుతం కావేరిగా ఫేమస్ అయినా 'సమోసా తింటవా శిరీషా' ఐకానిక్ డైలాగ్ తో అందరికి పరిచయమే. అయితే 'పుష్ప 2'తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న ఆమె వరుస పోస్టులతో సుకుమార్‌కి, అల్లు అర్జున్‌కి కృతజ్ఞతలు చెప్పుకుంది. ఒకటి, రెండు పోస్ట్‌లు వరకు ఓపిక పట్టిన నెటిజన్లు ఆ పోస్టులు కాస్త 4, 5 కావడంతో చిరాకు పడుతున్నారు. దీంతో ఆమె పోస్టుల క్రింద ఇక ఆపేయ్ చిరాకు వేస్తుంది అని కామెంట్ చేస్తున్నారు. కావేరి పాత్రను పార్ట్ 1లోనే లేపేసి ఉంటే మాకు ఈ నస తప్పేది అంటూ కామెంట్ చేస్తున్నారు.

### పుష్ప`2కు ఆ రెండు సినిమాలే టార్గెట్

ఇప్పటి వరకు రూ.1508 కోట్ల గ్రాస్ దాటిన పుష్ప`2 భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్తిండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్  డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండిరగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది. పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది.

## 'ముఫాసా' ది లయన్ కింగ్'
# సరికొత్త రికార్డు

సోషల్ మీడియా ట్రెండ్స్‌లో మహేష్ బాబు ఫ్యాన్స్ అందరి హీరోల అభిమానుల కంటే ముందుంటారు. అలాగే టికెట్స్ బుకింగ్స్, కలెక్షన్స్ విషయంలోను కొత్త హిస్టరీలను ఎప్పటికప్పుడు కొత్తగా సృష్టిస్తూనే ఉంటారు. ప్రస్తుతం మహేష్ సినిమా ఏది రిలీజ్ లేకపోయినప్పటికీ బాబు ఫ్యాన్స్ సరికొత్త రికార్డ్ సృష్టించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కించిన 'ముఫాసా' ది లయన్ కింగ్' నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. ఇంగ్లీష్ వెర్షన్ కి ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులువాయిస్ అందించగా హిందీలో షారుఖ్ ఖాన్ తన గాత్రాన్ని అందించారు. ఇక తెలుగులో మహేష్ బాబు, సత్యదేవ్, బ్రహ్మానందం, అలీ తదితరులు వాయిస్ అందించిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్ లో ఈ మూవీ ఉదయం 8 గంటల షో హౌస్ ఫుల్ అయ్యింది. అయితే ఈ సినిమాకి ఇండియాలోని అన్ని థియేటర్ల కన్న ముందే ఫుల్ కావడం విశేషం. ఇది కంప్లీట్‌గా మహేష్ బాబు ఫ్యాన్స్ డామినేషన్. కేవలం వాయిస్‌కే కటౌట్లు పెట్టి, హౌస్ ఫుల్స్‌తో రికార్డులు నెలకొల్పుతున్న మ్యాడ్‌నెస్ ఆయన అభిమానులకు మాత్రమే సొంతం. మరోవైపు మహేష్, రాజమౌళి సినిమా జనవరి ద్వితీయార్థంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి షూటింగ్ మొదలుపెడతారు. ఇప్పటికే ఏర్పాటు జరుగుతున్నాయి. అయితే రాజమౌళి స్క్రిప్ట్ విషయంలో ఇంకాస్త సమయం తీసుకోబోతున్నారని, ఏప్రిల్ వరకూ షూటింగ్ మొదలు కాదని అనుకున్నారు.






# సూపర్ స్టైలిష్‌గా సోహైల్‌ఖాన్

### ఎన్‌కెఆర్ 21లో పాత్ర ఏంటోమరీ..?

బింబిసార తర్వాత నందమూరి కల్యాణ్‌రామ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే 21 అనౌన్స్ మెంట్ పోస్టర్ లాంచ్ చేశారని తెలిసిందే. ఇందులో పిడికిలి బిగించి ఉన్న కల్యాణ్ రామ్ చేతిపై రక్తపు మరకలు చూడొచ్చు. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్‌ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా మేకర్స్ సోహైల్‌ఖాన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంతో సోహైల్ ఖాన్ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు. సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్ నెలకొంది.  ఈ మూవీలో సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో అశోక్ వర్ధన్ ముప్ప, సునిల్ బలుసు, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.అశోక క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తోన్న రెండో సినిమా ఇది. ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్ కోసం మేకర్స్ ఏకంగా రూ.8 కోట్లు ఖర్చు పెట్టారని ఇన్‌సైడ్ టాక్. బ్రహ్మ కడలి టీం వేసిన సెట్ డిజైన్‌లో ఫైట్ మాస్టర్ రామకృష్ణ నేతృత్వంలో కల్యాణ్ రామ్‌తోపాటు సుమారు 1000 మంది ఆర్టిస్టులపై వచ్చే ఈ క్లైమాక్స్ ఎపిసోడ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగనుందట.

# డోర్నకల్ అభివృద్ధికి సహకరించాలి

**• సీఎంకు ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వినతి**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సీఎం ఛాంబర్ లో ఆయనను కలిసిన ఎమ్మెల్యే సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన వంతెనలు, రోడ్ల మరమ్మతులకు నిధులు కెటాయించాలని కోరారు. నియోజకవర్గంలో విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గెస్ట్ హౌస్ నిర్మించాలని వివరించారు. నియోజవర్గ ప్రజల కోరిక మేరకు భారీ వంతెనలతోపాటు విశాలమైన రహదారులు ఏర్పాటు చేసేందుకు సదుపాయం కల్పించాలన్నారు. కురవి మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, టూరిజం ఆధ్వర్యంలో నూతన గెస్ట్ హౌస్ ప్రస్తుతం ఉన్న పీహెచ్ సీని అప్డేట్ చేస్తూ 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. డోర్నకల్ మండలంలో మైనార్టీ కళాశాల నిర్మాణం, ఇంటర్ డిగ్రీతోపాటు, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ ల ఏర్పాటు, 50 బెడ్ల ఆసుపత్రి, ఐటీసీకి బదులు ఏటీసీ (ఆర్టిఫిషియల్ ట్రైనింగ్ సెంటర్), మరిపెడ మండలంలో నూతన కోర్టు నిర్మించేందుకు సుమారు రూ.500 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం త్వరలోనే మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో పర్యటించిన మార్చిలో జరిగే బడ్జెట్ సమావేశాల అనంతరం వీటిని తప్పక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

### ఆంగ్లంపై పట్టు సాధించాలి..

ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడమే కాకుండ, నైపుణ్యత, కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపోందించేందుకు ఇంగ్లీషు పరీక్షలు దోహదపడుతాయని ఎల్టా మండల కన్వీనర్ సోమనబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఎల్టా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ భాష పరీక్ష పోటీలు నిర్వహించారు. నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థలు ఇంగ్లీష్ భాష తప్పక నేర్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు బండి నరసింహ రావు, టీచర్లు శేషు కుమారి, దమయంతి, అప్పిరెడ్డి, గ్రేసు, కృపాకాంత, సమిత, అనిత పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అక్రమకేసులా!

**◆ కక్షసాధింపులపై కాదు ప్రజాపాలనపై దృష్టి పెట్టండి**

**◆ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనను పక్కన పెట్టేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్ల అవినీతి అన్నాడు.. ఫోన్ టాంపరింగ్ కేసులన్నాడు.. డ్రగ్స్ అని ఆర్భాటం చేశాడు ఒక్కటి కూడా రుజువు చేయలేక పోయిండు.. ఇప్పుడు కొత్తగా ఈ కార్ రేస్ లో అవినీతి అని కొత్త డ్రామా మొదలు పెట్టాడు.. శుక్రవారం వస్తె కొత్త డ్రామా మొదలు పెట్టి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమకేసులు పెట్టి అరెస్టులు చేయడం తప్ప ప్రజాపాలనపై దృష్టి పెట్టింది లేదన్నారు. ఈ కార్ రేస్ పై అసెంబ్లీలో చర్చపెట్టమని అడిగితే దానికి సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేశారని ఆరోపించారు. ప్రపంచ దేశాలలో జరిగే ఈ కార్ రేసింగ్ ని ఇండియాలో మన హైదరాబాద్ లో జరిగేలా కృషి చేసిన ఘనత కేటీఆర్ దేనన్నారు. కేటీఆర్ నాయకత్వంలో ఐటి, ఇండస్ట్రియల్, ఫార్మా రంగాలు ఇతోదికంగా అభివృద్ధి చెందాయన్నారు. ఇప్పటికైనా ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపులు ఆపి ప్రజాపాలనపై, రాష్ట అభివృద్ధికై దృష్టి సారించితే మంచిదన్నారు.
మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కుట్రల కాంగ్రెస్ కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే కేటీఆర్ అరెస్ట్ అంటూ లీకులు, అసత్య ప్రచారాలు చేస్తూ వచ్చిందన్నారు. ఇది ఒక సమర్థవంతమైన నాయకుడిపై బురద చల్లే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నందుకే కాంగ్రెస్ కేటీఆర్ పై కేసు నమోదు చేసిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసు ప్రపంచ వ్యాప్తంగా కేవలం పది నగరాల్లో మాత్రమే ఉందన్నారు. ఈ రేస్‌ను కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకున్నాకే రాష్ట్రంలో నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.

# పట్టుదలతో చదవండి..గోల్ సాధించండి

**సీడబ్ల్యూసీ సభ్యులు కజాంపురం దామోదర్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పాఠశాల దశనుంచే విద్యార్థులు చదువులో శ్రద్ధచూపుతూ తాము పెట్టుకున్న గోల్ చేరుకోవాలని మోటివేషనల్, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. శుక్రవారం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో ముఖ్య వక్తగా దామోదర్ హాజరై ప్రసంగించారు. జీవితానికే ముఖ్యమైన విద్యపై ఎక్కువ శ్రద్ధపెడుతూ, చదువుతోపాటు, సంస్కారం, మంచి అలవాట్లు, క్రమశిక్షణ ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని అలవరచుకోవాలని అన్నారు. విద్యార్థుల ఆలోచనలు ఎప్పుడు కూడా తప్పుడు మార్గంలో కాకుండా ఉన్నతంగా, పోటీతత్వంతో ఉండాలన్నారు. తల్లి దండ్రులు, గురువులు, సమాజం హర్షించని ఏ తప్పుపనీ విద్యార్థులు చేయకూడదన్నారు. ఉన్నతమైన అలవాట్లు, సత్ప్రవర్తన, నీతి, నిజాయితీ, సేవాగుణం, దేశభక్తి, సామాజిక సేవతత్వం అలవరుచుకోవాలని అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ 'ప్రతి విద్యార్థికి ఒక జీవిత లక్ష్యం అవసరమని, అందుకు డెసిషన్, డెడికేషన్, డిటర్మినేషన్, అవసరమని అన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ శుభాషినీదేవి అధ్యక్షత వహించగా తేరాల యుగంధర్, వర్దెల్లి మాలహాల్ రావు, మార్క రవీందర్ గౌడ్, లక్ష్మినారాయణ, పాఠశాల సిబ్బంది, 600మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**రాష్ట్ర దేవాదాయ శాఖ నూతన కమిషనర్ ను కలిసిన**

# తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర కమిటీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ నూతన కమిషనర్ ఈ శ్రీధర్ ని తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేందర్ శర్మ, కార్యదర్శి తనుగుల రత్నాకర్, మహబూబ్ నగర్ జిల్లా ఉమామహేశ్వర దేవస్థాన అర్చకులు తెలంగాణ అర్చక సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాపకంటి వీరయ్య ... వేద ఆశీర్వచనం చేసి పట్టు కండువా కప్పి అనంతరం అర్చక వెల్ఫేర్ బోర్డు సమస్యలపై చర్చించడం జరిగినది. అర్చక ఉద్యోగుల కొరకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా నిధిని ఏర్పాటు చేయడం జరిగిందని వారి దృష్టికి తీసుకువస్తూ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులకు అర్హులైన అందరికీ రిటైర్మెంట్ అయితే 10 లక్షల గ్రాడ్యుటి పెంచుతూ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా అర్చక ఉద్యోగులకు అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నందున వారికి అర్చక వెల్ఫేర్ నుండి ఇన్సూరెన్స్ కంపెనీలకు నిధులు కేటాయించి హెల్త్ కార్డు అందించాలని. అర్చక ఉద్యోగులకు గుదిబండగా మారిన 121 జీవోను ఏత్తివేయాలని, జి.ఐ.ఏ గ్రాంటీ నేడ్ ద్వారా వేతనాలు ఇవ్వడం వలన దేవాలయాలపై భారం తగ్గి భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే భూ పరిపాలన శాఖ కమిషనర్ నవీన్ విట్టల్ గారితో చర్చించి బోర్డు సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.



# ఎఫ్ సీఐలో క్రిస్మస్ వేడుకలు

**వరంగల్ వాయిస్, కాజీపేట :** వరంగల్ సిటీలోని ఎఫ్‌సీఐ కార్యాలయంలో క్రిష్టమస్ సెలబ్రేషన్స్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ మేనేజర్ ప్రఖార్ వర్మ, ఏజీఎం ఇందు, రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఏసు క్రీస్తు అందించిన సందేశం అందరినీ ఏకం చేస్తుందన్నారు. ప్రపంచ మానవాళిని రక్షించడానికి ఏసు క్రీస్తు మానవుడి రూపంలో ఈ లోకానికి వచ్చాడన్నారు. శాంతికి ప్రతి రూపం ఏసుక్రీస్తు అని, ప్రపంచం మొత్తం శాంతి నలెకొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ సీఐ మేనేజర్లు ధీరాజ్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, శ్రీకాంత్ రెడ్డి, శీరిషా, మోహన్, ప్రసన్న కుమార్, సునీల్ రవి కుమార్, దివ్య, మాధవి లత, ఎఫ్‌సీఐ స్టాఫ్ జగదీశ్, ఐత రాజు, కార్తీక్, కృష్ణ, హరికృష్ణ, సుమన్, సత్యంధర్, అనీల్‌కుమార్, మధు, లక్ష్మణ్, సిద్ధు, శ్రావణ్, రాజ్ కుమార్, వెంకట్, సాయి, జఘింర్, సురేష్, కిరణ్, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి, ప్రతిష్టలకు భంగం కలిగించొద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీస్ శాఖ కీర్తి, ప్రతిష్ట లకు భంగం కలిగించే రీతిలో స్టేషన్ అధికారులు వ్యహరించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చిల్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు మొక్కలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఏఎస్పీ మానాన్ భట్, ఘనపూర్ ఏసీపీ భీం శర్మ, సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com